క్లుప్తంగా

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

ఖలీల్‌వాడి: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి అన్నారు. నగరంలోని ఒకటవ టౌన్ పీఎస్ పరిధిలోని ఇస్లాంపుర, ఖోజా కాలనీ ప్రాంతాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి ఇళ్లను సోదాలు చేశారు. తనిఖీల్లో 60 బైక్‌లు, 7 ఆటోలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎస్‌హెచ్‌వో రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను అరికట్టాలి

సిరికొండ: డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలను అరికట్టాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ నాయకుడు రమేశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామాల్లో వీడీసీల ప్రోద్బలంతో మద్యం, బెల్ట్ దుకాణాలు విచ్చలవిడిగా నడుస్తున్నాయని, వాటిని మూసి వేయించాలని డిమాండ్ చేశారు. దామోదర్, సాయారెడ్డి, రమేశ్, కిశోర్, రాజేందర్, సాదుల్లా, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు చెల్లించాలి

ఇందల్వాయి: పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల మూడు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని కోరుతూ వారు ఎంపీడీవో అనంత్‌రావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు ఈరమల్ల రవి, ఏపీవో పోశెట్టి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలి

ఇందల్వాయి: ఇందల్వాయి గ్రామంలోని యాదవ సంఘం కమ్యూనిటీ హాల్‌కి నిధులు మంజూరు చేయాలని కోరుతూ యాదవ సంఘం సభ్యులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, యాదవ సంఘం అధ్యక్షుడు గొల్ల లింగం, బొట్టు శీను, రాంబాబు, లింబాద్రి, ప్రశాంత్ ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ బీఆర్‌ఎస్‌వీ నాయకులు శుక్రవారం రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కలిశారు. తెయూలో నెలకొన్న సమస్యలను ఆయనకు వివరించారు. నాయకులు శ్రీనురాథోడ్, దేవేందర్, అనిల్, వెంకటేశ్, నరేశ్, భాస్కర్ ఉన్నారు.

ఇంటింటికి మొక్కల పంపిణీ

ఇందల్వాయి: మండలంలోని తిర్మన్‌పల్లిలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఎంపీడీవో అనంత్ రావు, ఏపీఎం సువర్ణ, ఏపీవో పోశెట్టి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సీపీఐ జిల్లా మహా సభ

నిజామాబాద్ సిటీ: నగరంలోని ప్రగతినగర్‌లో ఉన్న మున్నూరుకాపు కల్యాణ మండలంలో శనివారం సీపీఐ పార్టీ జిల్లా మహాసభను నిర్వహించనున్నట్లు పార్టీ నగర కార్యదర్శి ఓమయ్య శుక్రవారం పేర్కొన్నారు. సభను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

పోస్టల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్ లీగల్: పోస్టల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిజామాబాద్ పోస్టల్ డివిజన్ పోస్టుమన్లు, కార్మికులు స్థానిక కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పోస్ట్‌మాస్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌యూపీయూ తెలంగాణ సర్కిల్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, సయ్యద్ సాదిక్, మక్బూల్, స్నేహిత్, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,600	వెండి(కిలో)	1,17,000
22 క్యారెట్స్	91,020	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	140
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	30	60	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	25	50
బీర్నిసుకాయ	80	120	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	70
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	40	70
పుదీనా	60	90	గోరుచిక్కుడు	50	80
క్యాప్సికం	50	90			

-సుభాష్‌నగర్

సమస్యల ఒడిలో శంకర్‌భవన్ బడి

- 170 మంది విద్యార్థినులకు రెండే బాత్‌రూమ్‌లు
- గదుల్లో పెచ్చులూడుతున్న స్లాబు
- మంచినీటి సదుపాయం కరువు
- ప్రతి ఏటా నిధులు మంజూరవుతున్నా అభివృద్ధి శూన్యం



శంకర్ భవన్ ఉన్నత పాఠశాల



పాఠశాలలోని బాత్‌రూమ్‌ల గది

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని శంకర్‌భవన్ పాఠశాల వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదిగిన ఎంతో మేధావులను తీర్చిదిద్దింది. అలాంటి ఈ పాఠశాలలో అనేక సమస్యల లేమితో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు మంజూరవుతున్న నిధులు మాత్రం ఖర్చవుతున్నా అభివృద్ధి మాత్రం ఏం జరగడం లేదు.

ఇదీ పరిస్థితి

నగరంలోని శంకర్ భవన్ పాఠశాల సుమారు 56 ఏళ్ల క్రితం స్థాపించబడింది. పాఠశాలలో ప్రస్తుతం 513 మంది విద్యార్థులు ఉండగా 170 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో బాలికల కోసం రెండే బాత్‌రూమ్‌లు ఉండడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్లుగా పరిస్థితి ఇలాగే ఉన్నా దీనిని మార్పు చేసే అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం పట్టించుకోవడం లేదు. అంతేకాకుండా పాఠశాలలోని ఆరు గదుల్లో పెచ్చులు ఊడుతున్నాయి. వర్షం పడితే పెచ్చుల ద్వారా గదుల్లోకి నీరు ఊరుస్తోంది. దీంతో విద్యార్థులు భయం.. భయంగా విద్యను అభ్యసిస్తున్నారు. మంచినీరు తాగేందుకు సైతం సరైన సౌకర్యం లేదు. మంచినీటికి సంబంధించిన మిషన్ రిపేర్‌కు గురికావడంతో విద్యార్థులు ఇంటి నుంచే నీటిని తెచ్చుకుంటున్నారు. మధ్యాహ్నం భోజనం చేసేటప్పుడు నీళ్లు సరిపోక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.



తరగతి గదుల్లో పెచ్చులూడిన పైకప్పుకు మరమ్మతులు చేపట్టిన దృశ్యం

నిధులు ఏమవుతున్నట్లు..?

పాఠశాలకు మంజూరవుతున్న నిధులు మాత్రం లెక్కల్లో ఖర్చు అవుతున్నట్లు చూపుతున్నా అభివృద్ధి మాత్రం జరగడం లేదు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద మరమ్మతులు, ఇతర అవసరాల కోసం గతంలో రూ. 20 లక్షల వరకు నిధులు మంజూరయ్యాయి. అలాగే గత కలెక్టర్ నారాయణరెడ్డి పాఠశాలను దత్తత తీసుకొని మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తనవంతుగా రూ.25 లక్షల నిధులు మంజూరు చేశారు. అంతేకాకుండా ప్రతి ఏడాదికి రెండుసార్లు రూ. లక్ష చొప్పున స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంటు కింద మంజూరవుతున్నాయి. ఇవే కాక కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎంసీ నిధులు మరో రూ. లక్ష మంజూరవుతున్నాయి. ఇలా ప్రతి ఏడాది రూ. లక్షల నిధులు పాఠశాలకు అందుతున్నాయి. వీటి ద్వారా మౌలిక సదుపాయాల ఏర్పాటు, మంచి నీటి సదుపాయం, బాత్‌రూమ్‌లు, విద్యార్థులకు సరిపడ ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ గత కొన్నేళ్లుగా అలా జరగడం లేదు. ఫలితంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నిధుల మంజూరు వినియోగంపై సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంతోనే పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతి బిల్లుకు పాఠశాలలో గదుల మరమ్మతులు, బాత్‌రూంల ఏర్పాటు అంటు బిల్లులు నమోదు చేస్తున్నారు. తరగతి గదులకు మరమ్మతులు జరగడం లేదు. బిల్లులు మాత్రం పొందుతున్నారు.

ఇబ్బందులు వాస్తవమే

పాఠశాలలో ఇబ్బందులు వాస్తవమే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. నిధులు మంజూరు చేస్తే త్వరలోనే పాఠశాలలో సమస్యలు తొలగిపోతాయి. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

– మల్లేశం, హెచ్‌ఎం

నిధుల వినియోగంపై విచారణ చేపట్టాలి



పాఠశాలలో నిధుల వినియోగంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి. ప్రతి ఏడాది రూ.50 లక్షల పైబడి నిధులు మంజూరు అవుతున్నా కనీసం బాత్‌రూమ్‌లు అందుబాటులో లేకపోవడం బాధకరం.

– రాజేశ్వర్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి

బాత్‌రూమ్‌లు సరిగా లేవు



పాఠశాలలో 170 మంది బాలికలు ఉన్నారు. వీరికి బాత్రూంలు రెండే అందుబాటులో ఉండడం బాధకరం. అధికారులు కనీస అవసరాలను గుర్తించి ఏర్పాటు చేయాలి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలి.

– దేవిక, పీడీఎస్‌యూ, జిల్లా నాయకురాలు

సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకోవాలి



ఎస్ఎస్ఆర్ కళాశాలలో బోనాలతో విద్యార్థులు



స్నేహ సొసైటీలో..



సారంగాపూర్ పాఠశాలలో..

నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకోవాలని ఎస్ఎస్ఆర్ కళాశాల చైర్మన్ మారయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం కళాశాలలో బోనాల పండుగ నిర్వహించారు.తెలంగాణ ప్రాంతం ప్రత్యేకమైందని,ప్రస్తుత విద్యాబోధనలో కూడా అనేక సంప్రదాయ విధానాలు అందుబాటులోకి వచ్చాయని వాటిని విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు.అనంతరం విద్యార్థులు బోనాలతో అలరించారు. కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్, భూమయ్య, చెరుకు లక్ష్మణ్ గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీలో..

నిజామాబాద్ నాగారం: నగరంలోని మారుతినగర్‌లో ఉన్న స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేది బోనాలు అని స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి అన్నారు. స్థానిక పోచమ్మ ఆలయం వరకు బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ప్రజలందరూ బాగుండాలని అమ్మవారిని వేడుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ట్రాన్స్‌జెండర్లు వంశీప్రియ, సుచి, ప్రశాంతి బోనాలను ఎత్తుకున్నారు. కార్యక్రమంలో మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కో-ఆర్డినేటర్ కిరణ్మయి స్నేహ, టీవీ ప్రోగ్రాం మేనేజర్ బాలరాజు, ట్రాన్స్‌జెండర్ల నాయకులు జరీనా, గంగా, శ్యామల, ఆరతి పాల్గొన్నారు.

సారంగాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో..

నిజామాబాద్ రూరల్: సారంగాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో బోనాల పండుగను నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాలను ఊరేగించారు. స్థానికంగా ఉన్న అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో రూరల్ ఎంఈవో సేవుల, ఉపాధ్యాయులు డి గోపాల్, జావిద్, విద్యాసాగర్, డాక్టర్ గంగాధర్, ఘనపురం దేవేందర్, కృష్ణంరాజు, స్వరూప, సుజాత, అనిత, లలిత, శ్రీలత, అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు ఉజ్వల, గ్రామ పెద్దలు హనుమంతు, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్, వేముల రవి, ఆంజనేయులు, నెహ్రూనగర్ మాజీ సర్పంచ్ అమానుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు సహకరించాలి



సిరికొండ: మండలంలో ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు సహకరించాలని సిరికొండ ఎస్సై జాడి రామకృష్ణ కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైను స్థానిక బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. మాజీ వైస్ ఎంపీపీ తోట రాజన్న, తూంపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ అబ్బాస్, సాయిచరణ్, రమేశ్, మహేశ్, హరీశ్‌రెడ్డి, మహేందర్, సత్యానంద్, దేవిదాస్ తదితరులు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చిన గిరిజనులు

మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ తండా నుంచి గిరిజనులు శుక్రవారం పెద్దసంఖ్యలో పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చారు. 2023-24 సంవత్సరంలో అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేత, చదును చేస్తున్నారని ఫారెస్ట్ అధికారుల ఫిర్యాదు మేరకు నాటి ఎస్‌హెచ్‌వో పలువురిపై కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేసులు నమోదైన వారికి ప్రతి ఆరునెలలకొకసారి బైండోవర్ నోటీసులు పోలీసులు పంపిస్తున్నారు. తాజాగా 30మందికిపైగా నోటీసులు పంపించడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన గిరిజనులు శుక్రవారం పెద్దసంఖ్యలో పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చారు. తమను బైండోవర్ చేస్తూ కోర్టుకు పిలుస్తున్నారని, చేయని తప్పునకు తామెందుకు బైండోవర్ కావాలని ఎస్సై సుస్మితను ప్రశ్నించారు. బైండోవర్‌కు, కోర్టుకెళ్లడానికి ఎలాంటి సంబంధం లేదని, 2023-24 సంవత్సరంలో నమోదైన కేసులకు సంబంధించిన బైండోవర్ నోటీసులు అని ఎస్సై వారిని సముదాయించారు.

ఎన్నికల సామగ్రి పరిశీలన

మోపాల్: మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల సామగ్రిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మండల ప్రత్యేకాధికారి గోవింద్‌రావు ఎంపీడీవో రాములు నాయక్‌తో కలిసి పరిశీలించారు. మండలంలో ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాలు, వాటి స్థితిగతులను వారు అడిగి తెలుసుకున్నారు. ఎంపీవో కిరణ్‌కుమార్, సిబ్బంది భోజన్న,ప్రియాంక, తదితరులు ఉన్నారు.

యూరియాను సరఫరా చేయాలి



నిజామాబాద్ సిటీ: కేంద్ర ప్రభుత్వం రైతులకు కావాల్సిన ఎరువులు, యూరియాను సరఫరా చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్రి ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాటబ్లూడారు. రాష్ట్ర రైతులకు ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు అవసరం ఉండగా ఇప్పటివరకు కేవలం లక్ష మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చాయని, దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలన్నారు. నాయకులు రమేశ్‌బాబు, పెద్ది వెంకట్‌రాములు, నూర్జహాన్, వెంకటేశ్, కొండ గంగాధర్, నన్నేసాబ్, జంగం గంగాధర్, సుజాత, వేషాల గంగాధర్, విఘ్నేశ్ పాల్గొన్నారు.

నేటి చిత్రం



తాడెం శివారులో వేలాడుతున్న విద్యుత్ తీగలు

పొంచి ఉన్న ప్రమాదం

మోపాల్: మండలంలోని తాడెం గ్రామశివారులో ఓ రైతు వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయి. మనిషి ఎత్తులో తీగలు వేలాడుతున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు వాపోతున్నారు. ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-కె భుజేందర్, గ్రామస్తుడు, తాడెం

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 | నిజామాబాద్ రూరల్ - 97053 46541

చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దు



కొలిప్యాక్‌లో మాట్లాడుతున్న ఉదయభాస్కరరావు

జక్రాన్‌పల్లి: గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఉదయ భాస్కరరావు సూచించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జక్రాన్‌పల్లి, కొలిప్యాక్ గ్రామాల్లో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాల్లో వీడీసీల పెత్తనం ఎక్కువైందని, గ్రామాభివృద్ధి కమిటీ పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నారని అన్నారు. వీడీసీలు డబ్బులు వసూలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. మహిళలకు సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామన్నారు. వీడీసీ పేరుతో అరాచకాలు చేస్తే శిక్ష తప్పదన్నారు. కార్యక్రమంలో ఏసీపీ రాజవెంకట్‌రెడ్డి, ఎస్సై మాలిక్ రహమాన్, బహుజన నాయకుడు బంగారు సాయిలు, ఎంపీడీవో సతీశ్‌కుమార్, ఏపీఎం రవీందర్, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సాయిరెడ్డి, న్యాయవాదులు రాజేశ్వర్, శ్రావణ్, జైపాల్, ఎంపీవో యూసుఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్త మానవాళికి ఆధారం భగవద్గీత

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



మోపాల్: సమస్త మానవాళికి భగవద్గీత ఆధారమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరశివారులోని భూమారెడ్డి కన్వెన్షన్‌లో ప్రముఖ ధార్మిక గురువు ఆచార్య మహామండలేశ్వర శ్రీ స్వామి అవధేశానంద గిరిజీ మహారాజ్ బోధన శ్రీ మద్భగవత్ కథ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఈనెల 24వ తేదీవరకూ కార్యక్రమం కొనసాగనుంది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భగవద్గీత శ్లోకాల సారాన్ని స్వామీజీ అర్థమయ్యేలా వివరించారని అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పవన్‌కుమార్, సుశీల్ కుమార్ కేడియాను ఎమ్మెల్యే అభినందించారు.

‘ప్రైమరీ’లో వివాదంపై విచారణకు ఆదేశం



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్ ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలో హెచ్‌ఎం, విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య నెలకొన్న వివాదంపై డీఈవో అశోక్ శుక్రవారం విచారణకు ఆదేశించారు. 10 నుంచి 15 మంది వరకు విద్యార్థులు కొన్నిరోజులుగా పాఠశాలకు గైర్హాజరు కావడంపై ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో డీఈవో గురువారం తనిఖీ చేసిన విషయంతెలిసిందే. విద్యార్థులు పాఠశాలకు హాజరుకాకపోవడానికి గల కారణాలు, విద్యార్థుల హాజరుశాతం, మౌలిక వసతులు, ఇతరత్ర వివరాలను హెచ్‌ఎం క్రాంతిని అడిగి తెలుసుకున్నారు. తాజాగా శుక్రవారం విద్యార్థులతో కలిసి వారి తల్లిదండ్రులు కలెక్టర్, డీఈవోను కలిసి సదరు హెచ్‌ఎంపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. విపరీతంగా కొట్టడం వల్లే పాఠశాలకు వెళ్లడం లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డీఈవోకు వివరించినట్లు సమాచారం. ఈ ఘటనపై విచారణ చేపట్టి రెండ్రోజులు నివేదిక అందించాలని ఎంఈవో గేమ్ సింగ్‌ను డీఈవో ఆదేశించారు. కాగా పాఠశాల హెచ్‌ఎం క్రాంతి, మరో ఉపాధ్యాయురాలి మధ్య కొంతకాలంగా మనస్పర్థలు ఉన్నాయని, ఆ కారణంగానే ఇరువురు తరచూ అధికారులకు ఫిర్యాదు చేసుకుంటారని విశ్వసనీయం సమాచారం.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మోపాల్/ జక్రాన్‌పల్లి: మోపాల్ మండలంలోని న్యాల్‌కల్‌లో నలుగురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. పార్టీ సీనియర్ నాయకుడు గంగాప్రసాద్, నాయకులు కిరణ్‌రావు, సతీశ్‌రావు, దినేశ్, గంగాధర్ పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి గ్రామానికి చెందిన ఆరుగురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మాజీ సర్పంచులు నర్సారెడ్డి, బాలకిషన్ పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సొప్పరి వినోద్, వసంత్‌రావు, అక్బర్, బుస శ్రీధర్, నట్ట తిరుపతి, మాడవేరి శంకర్, చిన్న గంగారాం పాల్గొన్నారు.

అహ్మదీబజార్‌లో మెప్మా స్టాల్స్

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వంద రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా మెప్మా స్టాల్స్ నిర్వహించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని అహ్మదీబజార్‌లోని ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ కాంప్లెక్స్ ఎదుట స్టాల్స్ చేపట్టారు. స్టాల్స్‌ను పలువురు స్థానికులు సందర్శించారు. మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి చిదుర రమేశ్, సీవోలు అశోక్ కుమార్, సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్పల్లి ఎంపీడీవోగా లక్ష్మారెడ్డి



ధర్పల్లి: ధర్పల్లి మండల అభివృద్ధి అధికారిగా జి. లక్ష్మారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గత ఎంపీడీవోగా పనిచేసిన బాలకృష్ణ కామారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. మాక్లూర్ ఎంపీడీవో లక్ష్మారెడ్డి బదిలీపై ధర్పల్లికి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

బాధ్యతలు స్వీకరించిన శానిటరి సూపర్‌వైజర్



నిజామాబాద్ సిటీ: కార్పొరేషన్ శానిటేషన్ విభాగంలో శానిటరి సూపర్‌వైజర్‌గా ఎం నరేందర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బల్దియా కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి జాయినింగ్ రిపోర్టు ఇచ్చారు. ఆదిలాబాద్ కార్పొరేషన్‌లో శానిటరి ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నరేందర్‌ను పదోన్నతిపై ఉన్నతాధికారులు నిజామాబాద్‌కు బదిలీచేశారు. పలువురు ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షిప్తం

బీజేపీలో చేరిన యువకులు

ధర్పల్లి: మండలానికి చెందిన పలువురు యువకులు శుక్రవారం బీజేపీలో చేరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులచారి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి పార్టీలో చేరిన యువకులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, నాయకులు కర్క గంగారెడ్డి, గంగాదాస్, రాజమల్లు, సేవాలాల్, ప్రవీణ్, సురేశ్, వివేక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తడి-పొడిచెత్తను వేర్వేరు చేయాలి

నిజామాబాద్ సిటీ: నగర ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరు చేసి ఇంటింటికి వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందించాలని ఇన్‌చార్జి ఎంహెచ్‌వో రవిబాబు సూచించారు. వంద రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గాయత్రినగర్‌లో ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్తపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

డ్రోన్ టెక్నాలజీ పై అవగాహన

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ కెరీర్ గైడెన్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రోన్ టెక్నాలజీ సాంకేతిక నిపుణులు విశ్వనాథరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల కెరీర్ గైడెన్స్ సమన్వయకర్త రామకృష్ణ, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మోపాల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని గోర్తి ఈశ్వర ట్రస్ట్ ఉమ్మడి జిల్లా బాధ్యులు పాట్కూరి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిర్పూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ట్రస్ట్ ప్రతినిధి ఉషా బాల పవన్‌కుమార్ సహకారంతో పది ఫలితాల్లో మొదటిర్యాంకు సాధించిన కుమారి అక్షయకు రూ.15వేల చెక్కును అందజేశారు. హెచ్‌ఎం సత్యనారాయణ, ట్రస్ట్ ప్రతినిధులు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, లింగం, వీడీసీ సభ్యులు రాజేశ్వర్, గంగాధర్, సాయిరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాల సమస్యలు పరిష్కరించండి

నిజామాబాద్ అర్బన్: నగరంలోని కోటగల్లి ప్రభుత్వ బాలికల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. కనీస సౌకర్యాల లేమితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ అన్నారు. నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం

నిజామాబాద్‌నాగారం: ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం జరుగుతోందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంపల్లి ఎల్లయ్య అన్నారు. శుక్రవారం జిల్లా మాల మహానాడు కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు బొక్కం దేవీదాస్ అధ్యక్షతన స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నాంది వినయ్ కుమార్, కోశాధికారి ఎ రాజన్న, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు రాజన్న, నాయకులు సంగం శ్రీనివాస్, సూర పోశెట్టి, కోటేశ్వర రావు, భోజన్న, లింగయ్య, బీస భూమయ్య, మక్కం గంగాధర్, బాలరాజు, దొడ్డి మోహన్, అల్లాపూర్ నాగరావు, దయానంద్ సొంకాంబ్లే, ఉదయ్, క్రాంతి, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.